Regd. No H. NL 18.

50th Year of Publication ప్రచురణలో 50 సంవత్సరం

స్వాతంత్ర్య దిన సంచిక శుక్రవారం 15-8-1980

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 33

శ్రీ వెంకటేశ్వర
ఫోటో స్టేట్
కాపీయింగ్ సెంటర్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్సు ఫోటో స్టేట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు,
మార్కుల జాబితాలు, టైపు చేయబడును

రామా స్టీల్స్:
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద
నెల్లూరు-3 ఫోన్ : 2017
రెసి : 2027
అన్నిరకముల ఇనుపసామానులు
విక్రయించబడును.
మరియు మా అనుబంధ సంస్థ
సౌత్ ఈస్ట్ కోల్ కంపెనీ ద్వారా
రాతిసి బొగ్గు (కోల్) కొరకు
మమ్ములను సంప్రదించండి

# ఎంతకాలం ఈ ప్రతిష్టంభన?
# ఎన్నిరోజులీ అనిశ్చిత స్థితి?



వినోదిస్తున్నారా!

పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటం అన్నట్లుగావుంది రాష్ట్ర రాజకీయాలపట్ల ప్రధాని ఇందిరాగాంధీ వైఖరి! నాయకత్వ సమస్య నానవేయబడేవుంది; ఈ ప్రతిష్టంభన ఎంతకాలమో, ఈ అనిశ్చితస్థితి ఎన్నిరోజులో అర్థంకావడమేలేదు. ఈ సమస్యపట్ల శాసనసభ్యులకు, ప్రజలకుకూడా అసక్తిసన్నగిల్లుతున్నది; ఉత్సాహం చచ్చిపోతున్నది, ఒక నైరాశ్య వాతావరణం అలముకొంటున్నది. బహుశా పరిష్కారానికి ఇందిరాగాంధీకాని, అగ్రనాయకులుకాని సరిగ్గా ఇటువంటి పరిస్థితినే కోరుకుంటున్నారేమో తెలియదు.

ఇదిట్లావుంటే అఖిల భారత కాంగ్రెస్ పరిశీలకుడుగా నియమింపబడిన కేంద్రమంత్రి భీష్మనారాయణసింగ్ హైదరాబాదుకు ఎప్పుడొచ్చేది, అసలు వచ్చేదిలేనిదికూడా తెలియడంలేదు. తాజా వర్తమానం- ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తన రాజీనామాను గవర్నరుకు సమర్పించినతర్వాత, కొత్త నాయకుని నిర్ణయానికి భీష్మనారాయణసింగ్ హైదరాబాదుకు రావచ్చునని అసమ్మతివర్గీయులు చెపుతున్నారు.

అసమ్మతీయులు చెపుతున్నట్లు చెన్నారెడ్డిగారు నేరుగా గవర్నరుకు రాజీనామా పత్రాన్ని అందజేస్తారా? అది సంభవమా? సంభవమైతే ఎప్పుడు?

వర్తిరాని ఇందిరాగాంధీతో తాను జరిపిన సంప్రతింపులు చెన్నారెడ్డిగారికి చాల సంతృప్తిని కలిగించాయి. అంటే ఆమె తనను దిగజార్చివేయలేదనే నమ్మకం ఆయనకు కలిగింది. ఆయన సంతృప్తికి బలాన్ని చేకూర్చినట్లుగా- నాయకత్వంలో తక్షణం మార్పు వస్తుందన్న ప్రచారం వుత్తదైంది. ఆటువంటప్పుడు చెన్నారెడ్డిగారు మళ్ళీ ఢిల్లీకి పోయి మాట్లాడకుండా, ఇందిరాగాంధీని దూరదర్శనం చూడకుండా హైదరాబాదులోనే రాజీనామా పత్రాన్ని గవర్నరుకు సమర్పించి తప్పుకుంటా

అభిమతం. అంటే ఈ విషయంలో అందోళనలు, వాద ప్రతివాదాలు, వదంతుల వ్యాప్తి, వుద్రేకాలు ఇవన్నీ సమసిపోయి, ఇక ఈ సమస్య అడుగున పడిపోయిందన్న స్థితిలో పరిష్కరించాలనేది ఆమె వైఖరి. అందువల్లనే పత్రికలకెక్కవద్దని, వివాదాన్ని పెంచవద్దని ఇందిరాగాంధీ అసమ్మతీయ నాయకులకు గట్టిగా చెప్పిందం

పరిశీలకుడికి తెలుసు. అగ్రనాయకులు ఏది ఇద్దరున్నారో చెప్పి అదే చేస్తున్నారంటూ ఆతను ఎంతో నొచ్చుకున్నారు. కావలసింది పని నెరవేరడంకాని, పత్రికా ప్రకటనలు కాదుగదా అనికూడా ఆ మంత్రి అన్నారు. బాధ్యతగల ఏ అసమ్మతీయుణ్ణి కదిలించినా, నాయకత్వం మార్పునుగూర్చి

# ముఖ్యమంత్రి రాజీనామాపిస్తేనే భీష్మనారాయణసింగ్ రాక?

డంటే నమ్మగలమా? ఇందిరాగాంధీ చెన్నారెడ్డిని అంత చిన్నచూపు చూస్తుందా?

నాయకత్వం మార్పులో జరుగుతున్న జాప్యానికి అసమ్మతీయులు చెపుతున్న సంజాయిషీ కూడా త్రోసివుచ్చదగినట్లుగా లేదు. నాయకత్వ సమస్య పరిష్కారానికి మామూలు పరిస్థితి నెలకొనాలనేది ప్రధాని

టారు. ఈమాట వాస్తవంగానే తోస్తుంది. అసమ్మతి మంత్రులు కొత్త విగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు; పత్రికలకెక్కడం తగ్గించివేశారు; నోరు కట్టివేసుకున్నట్లుగా వుంటున్నారు. ఒక అసమ్మతి మంత్రి ఒక ప్రకటనచేస్తే ఇంకో మంత్రి తన స్నేహితులతో విచారాన్ని వ్యక్తం చేయడం ఈ

వారిలో పరిపూర్ణమైన విశ్వాసం ద్యోతకమవుతుంది. వారినిబట్టి మార్పు తప్పదనే నమ్మకం ఎదుటివారికికలుగుతుంది. మార్పు అసంభవం అని చెప్పేవారిలో ఆ ఆత్మవిశ్వాసం కనబడదు; వారిమాటలు తేలిగ్గా తప్పించుకునే విధంగా, వాస్తవాన్ని దాచ

—కొరకు 7వ పేజీ

లేడీస్ ఫస్ట్
ఇదీ మా నూత్న నినాదం

నినాదమే కాదు-
విధానం కూడా అదే!

అందుకు నిదర్శనం-
లేడీస్ రూం!

ఆడవారి కోసం
అన్ని వసతులతో
ఎన్నో హంగులతో
అమర్చాము.

కామజ రూంలో

రణగొణ ధ్వనుల
రభస ఇక వద్దు.

ప్రత్యేక రూంలో

విశ్రాంతిగా

విందార గించండి!

హోటల్
మురళీకృష్ణ
మద్రాసుబస్టాండు - నెల్లూరు.
ఫోన్ : 2022

# ఆంధ్ర ప్రదేశ్ లో ఒక నవశక్తి ఉద్భవించింది



Sobhagya

ఆంధ్రప్రదేశ్ రైతు సోదరులకు ఆర్.సి.ఎఫ్. పేరుమాత్రమే కొత్త. ఇది గతంలో ఎఫ్.సి.ఐ. లో భాగంగా ఉండేది, 1978 నుంచి దీనినే ఆర్. సి. ఎఫ్. అని పిలుస్తున్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా ప్రిల్డ్ రూపంలో సుఫలా 20:20 సంకీర్ణ ఎరువును ప్రవేశపెట్టడంద్వారా ఎరువుల ఉత్పత్తి చేసే రంగంలో ఆర్.సి.ఎఫ్. ఒక ప్రత్యేక బాటను రూపొందించుకుంది. సుఫలా ప్రిల్డ్ 20:20 ను ప్రవేశపెట్టిన కొద్ది రోజులలోనే ఆర్. సి. ఎఫ్. ఈ ఎరువుల అమ్మకం అవధులు దాటింది. ఆర్. సి. ఎఫ్. ఎరువుల నాణ్యతకు ఇది తార్కాణం.

ఆర్.సి.ఎఫ్. కార్యకలాపాలలోనే ఒక నూతన దృక్పథం కనిపించసాగింది. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ అమ్మకాలు రు. 100 కోట్లకు మించిపోయాయి. ట్రాంబేలో నూతన విస్తరణ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో మొదటి ఏడాదిలోనే 1,24,000 మెట్రిక్ టన్నుల కొత్త సంకీర్ణ ఎరువు ఉత్పత్తి చేయడం జరిగింది.

ఆర్.సి.ఎఫ్. ఎరువులను మాత్రమే తయారు చేస్తుందని అనుకోకూడదు. ప్రజల నిత్య జీవనంలో భాగంగా ఉండే ఇంకా ఎన్నో పారిశ్రామిక ఉత్పత్తులు కూడా ఉన్నాయి. ఆర్.సి.ఎఫ్. పారిశ్రామిక ఉత్పత్తులనుంచి అందివ్వబడుతున్న వాటిలో బేకరి వస్తువులు, మందులు, వస్త్రాలు, రంగులు మొదలైనవి ఉన్నాయి. ఆర్. సి. ఎఫ్. ఉత్పత్తి చేస్తున్న ఆర్గాన్ గ్యాసు స్టెయిన్‌లెస్ స్టీలు, అల్యూమినియం తదితర నాన్-ఫెర్రస్ లోహం వెల్డింగ్ పనులకు ఉపయోగించబడుతోంది. కంపెనీ నైట్రిక్ ఆసిడ్ కర్మాగారం భారతదేశంలో మొట్టమొదటి ఏకైక భారీ కర్మాగారం, ప్రపంచంలో రెండవ స్థానం ఆక్రమించే పెద్ద కర్మాగారం. ఈ ఏడాది సాధించిన పురోగమనంలో పేర్కొనదగినది అమ్మోనియా, మెథనోల్ కర్మాగారాలలో ఫీడ్ స్టాక్ మరియు శక్తినిచ్చే వనరుగా నాఫ్తాకు బదులు అసోసియేటెడ్ గ్యాస్‌ను వాడడం.

నాణ్యమైనటువంటి సమతుల ఎరువులను అందివ్వడానికి ఆర్. సి. ఎఫ్. లో నిరంతరం పరిశోధనలు జరుగుతూ ఉంటాయి. రైతాంగానికి, వ్యవసాయ రంగానికి కావలసిన అవసరాలను సమకూర్చుతూ సేవ చేయాలన్నదే ఆర్. సి. ఎఫ్. ఆశయం.

RCF

**రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లి.**

(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస్ హైదరాబాద్

# పొదిలి సమీపాన బయల్పడిన
# మరొక అజంతా!

ప్రకాశం జిల్లా పొదిలి తాలూకాకు చెందిన నాయుడుపల్లె గ్రామంలో ఇటీవల ఒక అపురూపమైన పురావస్తు సంపద బయటపడింది. నాయుడుపల్లె గుండ్లకమ్మ నది ఒడ్డున వున్న గ్రామం. ఈ గ్రామం చుట్టూ పరచుకొనివున్న కొండగుహలలో కొన్ని అరుదైన చిత్రాలు, మట్టిపాత్రలు దొరికాయి. దాదాపు ఐదువేల సంవత్సరాల క్రిందటి ఆదిమానవుని కళాసృష్టికి, కళాభినివేశానికి ఈ సంపద ఒక ప్రత్యక్ష తార్కాణం.

ఈ గ్రామంలోని కొండగుహలలో, నున్నటి బండరాళ్ళమీద ఆదిమానవులు అత్యద్భుతమైన చిత్రాలు చిత్రించారు. స్త్రీ పురుషుల బొమ్మలు స్పష్టంగా చెక్కబడి వున్నాయి. స్త్రీని ప్రత్యేకంగా గుర్తించడానికి వారు స్త్రీ బొమ్మమీద ఒక వృత్తం గీసి, గర్భంలాగా చెక్కారు. జింక, గుర్రం, ఏనుగు, పాము, నెమలి, ఎద్దు మొదలైన జంతువులన్నీ అత్యంత సహజంగా ఈ గుహలలో చెక్కబడి వున్నాయి. ఆశ్చర్యకరమైన విధంగా ఇద్దరు యోధులు తలపడుతున్న దృశ్యం ఒకటి, బుల్ ఫైట్, ఆంబోతును బాణంతో ఎదుర్కొంటున్న మేధావి బొమ్మ ఈ చిత్రాలలో ప్రత్యేకంగా చెప్పుకోదగినవి.

కొండగుహలలో చెక్కబడిన ఇటువంటి చిత్రాలు చాలా అరుదైనవి. ఇదివరలో ఆఫ్రికా, ఐరోపా, ఉత్తర దక్షిణఅమెరికా ఆసియా ఖండాలలోని కొన్ని ప్రాంతాలలో

**ఒంగోలు**

వీటిని కనుగొన్నారు. మన దేశంలో ఒరిస్సా రాష్ట్రంలోని సంబల్ పూర్ వద్ద గొంగిగట్టకొండవద్ద, కర్ణాటకలోని రాయచూర్ జిల్లాకు చెందిన లింగసాగర్, తమిళనాడులో ఊటీకి సమీపంగా వున్న ఈదుకల్ గుహదగ్గర ఇటువంటి చిత్రాలు బయటపడినాయి.


అయితే నాయుడుపల్లెలో లభ్యమైన ఈ చిత్రాలు వీటన్నింటికంటే పురాతనమైనవని ఆర్కియాలజిస్టుల అభిప్రాయం. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీ పి. సీతారామమూర్తి ఈ చిత్రాలను కనుగొన్నారు. తర్వాత, ఆర్కియాలజిస్టు సూపరింటెండెంట్ డాక్టర్ కె. కృష్ణమూర్తి నాయుడుపల్లెను సందర్శించి, ఇవి ఎంతో అరుదైన, అపూర్వమైన చిత్రాలని అభిప్రాయపడ్డారు. అంటే పొదిలిలో కూడా ఒక అజంతా బయట పడిందన్న మాట.

నాయుడుపల్లె సమీపంలోనే మైక్రోలిథిక్ యుగానికి చెందిన కొన్ని పనిముట్లు దొరికాయి. కర్నూలు జిల్లాలోని కేతవరం లోను, మధ్యప్రదేశ్ లోని భీమబేత్కవద్ద లభించిన వస్తువులకంటే ఇవి పురాతనమైనవట.

అంతేకాదు, ఇక్కడే రాతియుగానికి చెందిన పాత్రలుకూడా బయటపడ్డాయి. కొత్త రాతియుగానికి చెందిన బూడిదవర్ణం తెలుపు, ఎరుపురంగు గల మట్టిపాత్రలు కనుగొన్నారు. ఈ పాత్రల పెంకులు

—కొరవ 8 వ పేజీలో






★ అన్నిపైరులకు పనికివచ్చు "ఎగ్రోమిన్ సాయిల్ అప్లికేషన్ ఫార్ములా" 10 కిలోల సంచులలో కూడా లభించును.
గ్రాంధి
98, కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, బాలనగర్, హైదరాబాదు - 500 037
Grant.61.TL

## నెల్లూరుజిల్లాలో పైరుకు, రైతుకు అనారోగ్యకరమైన కలుపుమొక్క
# పిచ్చి మాసపత్రి

పైరుకు అత్యంత హానికరమైన 'పార్తీనియం' (pharthenium hysterophorus Linn)(దీనిని తెలుగులో పిచ్చి మాసపత్రి అని, పిచ్చి చేమంతి అని, పిచ్చి దవనం అని రకరకాలుగా పిలుస్తారు.) అనే కలుపుమొక్క ఇటీవల నెల్లూరు జిల్లాలో అక్కడక్కడా కన్పిస్తున్నది. వెంకటాచలం, ముత్తుకూరు, గూడూరు, కావలి ప్రాంతాలలో రోడ్ల ప్రక్కన, వరి పరిశోధనా కేంద్రంలో దీనిని గత సంవత్సరం తొలిసారి గుర్తించారు. ఈ కొత్తరకం కలుపు మొక్క ఉత్తర, దక్షిణ అమెరికాలకు చెందినది. మన దేశంలో ఇది తొలిసారిగా 1956 సంవత్సరంలో ప్రవేశించింది. అప్పట్లో పశ్చిమ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో, పూనా, ఢిల్లీ పరిసరాలకు మాత్రమే పరిమితమై వుండేది. క్రమేపీ, కర్ణాటక రాష్ట్రానికి, తర్వాత మనరాష్ట్రంలో అనంతపురం, కర్నూలు, గుంటూరు, కృష్ణ జిల్లాలకు ప్రాకింది. ఇటీవల ఈ జిల్లాలో. కొండల ప్రక్కన, రోడ్ల ప్రక్కన విపరీతంగా పెరిగిపోతున్నది.

ఈ 'పార్తీనియం'ను కర్నూలు, గుంటూరు జిల్లావారు 'వయ్యారిభామ' అంటారు. పూనాప్రాంతంలో కాంగ్రెస్ కలుపుమొక్క లేక చటక్ చందన్ అనే పేరు వాడుకలో వుంది. కృష్ణా జిల్లావారు దీనిని 'మాచర్ల కంప' లేక పిచ్చి మాసపత్రి అని అంటారు.

జి. వెంకటరావు
కె. మురళీధర్
డి. తిమ్మారెడ్డి

### లక్షణాలు

పార్తీనియం ఒక విశిష్టతకు చెందిన కలుపుమొక్క. ఒక్కసారి భూమిలో ఇది ప్రవేశిస్తే, ఇక రెండో పైరును రానివ్వనంత వేగంగా, విపరీతంగా పెరిగిపోతుంది. ఇది దాదాపు మూడు నాలుగు

—కొరవ 8వ పేజీలో

# ఈవారం విశేషాలు

★ జనతా హయాంలో ఇందిరాగాంధీ అరెస్టుకు నిరసనగా విమానం హైజాక్ చేసిన ఘనుడు, దేవేంద్రపాండేను ఉత్తర ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడుగా నియమిస్తారట. అతనిప్పుడు కాంగ్రెస్ (ఐ) ఎమ్మెల్యే కూడా!

★ సంజయ్ స్థానం ఆక్రమణకోసం రాజీవ్, మేనకా గాంధీల మధ్య పెద్ద ప్రచ్ఛన్న యుద్ధమే జరుగుతున్నట్లుంది. యూత్ కాంగ్రెస్ (ఐ) పార్లమెంట్ సభ్యులు ఈ యుద్ధంలో రెండు వర్గాలుగా చీలిపోయారు. ఇందిరాగాంధీ అధికార నివాసంలో ఏకంగా ఒక ఆఫీసునే నడిపిన జగదీశ్ టైట్లర్ మేనకాగాంధీ అభిమాని అట. అందువల్ల అతన్ని ప్రధాని నివాసం నుంచి తొలగించారు. ఇదిట్లావుంటే, రాజీవ్ గాంధీ సంజయ్ స్థానాన్ని పూరించడానికి అనర్హుడని చెప్తూ, మూడు పేజీల కరపత్రం ఒకటి ఇం. కాం. ఎమ్మెల్యేలకు పంచారట. దాంట్లో మేనకాగాంధీయే సంజయ్ కి నిజమైన వారసురాలని నొక్కి చెప్పారట. అదీ సంగతి.

★ సంజయ్ గాంధీ మరణవార్త తెలియగానే కలకత్తాలోని మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యాలయంలో స్వీట్లు పంచారట. సంతోషం పట్టలేక, దారినపోయేవారి చేతికూడా బలవంతంగా తినిపించారట.

ఎదుటివాని చావును సంబరంగా భావించే పార్టీలా మనవి!

★ లోక్ సభమీద, సమావేశ కాలంలో సెకండుకు 920 రూపాయలు ఖర్చవుతున్నాయి. అయితే సభలో కోరంకు సరిపడా సభ్యులు లేనందువల్ల ఈసారి లోక్ సభ తరచు వాయిదా వేయవలసివచ్చిందట.

ఇదీ మన ప్రజాస్వామ్యం.

★ ఈ సంగతి వినండి. పాపం, పార్లమెంటులో తమ కష్టానికి తగిన జీతభత్యాలు లేవని, వాటిని రెట్టింపు చేయాలని, తమపని తట్టుకోవడానికి ముగ్గురు ఉద్యోగులను కేటాయించాలని లోక్ సభ సభ్యులు ఆందోళన చేస్తున్నారట. ఈ ఆందోళనలో మార్క్సిస్టులతోసహా అన్ని పక్షాలూ ఒకటైనాయట. బాగా.

★ అస్సాం సమస్యకు పరిష్కారాన్వేషణకోసం 11 తేది ఇంఫాల్ లో చర్చలు ప్రారంభమయ్యాయి. మణిపూర్ ముఖ్యమంత్రి, విద్యార్థినాయకులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు ఈ చర్చల్లో పాల్గొంటున్నారు.

★ వచ్చే ఎన్నికలలోగా దేశంలోని ఓటర్లందరికీ గుర్తింపుకార్డులు ఇస్తారట. కార్డు చూపితేనే ఓటువేసేందుకు అనుమతి

—కొరవ 8 వ పేజీలో

# జనార్ధనరెడ్డికి జేజేలు చెప్తారు గ్రామాధికార్లు, గ్రామనౌకర్లు!

నిజంగా, శ్రీ జనార్దనరెడ్డి రెవిన్యూ శాఖ మంత్రిత్వంలో గ్రామాధికార్లకు, గ్రామనౌకర్లకు జరిగినంతమేలు, కలిగిన్ని లాభాలు మరే రెవిన్యూ మంత్రి హయాంలోనూ జరగలేదు. గ్రామాధికార్ల సంఘం ఆందోళనవల్ల జరిగినవి కాదు. గ్రామాధికార్ల సంఘం ఎప్పుడూవుంది; విజ్ఞప్తులు, రాయబారాలు, ఆ ఖ రు కు సమ్మెలు చేస్తూనేవుంది. అయినా వారి కోర్కెలు ఇంతకాలం నెరవేరలేదు. జనార్దనరెడ్డిగారికి గ్రామాధికార్ల పరిస్థితులు తెలిసినందువల్ల, వారిపట్ల సానుభూతి వున్నందువల్లనే, ఇంత కొద్దికాలంలో అన్ని సౌకర్యాలు కల్గించగలిగారు. అందుకు గ్రామాధికార్లు, గ్రామనౌకర్లు జనార్దనరెడ్డికి జేజేలు చెప్తారు. ఆయన రెవిన్యూ మంత్రిత్వాన్ని తరతరాలు తలచుకుంటారు.

గ్రామాధికార్లు, గ్రామనౌకర్లు బంద

> గ్రామాధికార్లకు
> ఫ్యామిలీబెనిఫిట్
> పథకం

చాకిరిచేయాలి. అది బందచాకిరికూడా కాదు, వెట్టిచాకిరి. చాకిరికి తగిన ప్రతిఫలం రానిది ప్రతిదీ వెట్టిచాకిరే. కూటికికూడా చాలని జీతపురాళ్ళు ముట్టచెప్పబడే గ్రామాధికార్లది వెట్టిచాకిరికాక ఏదేమవుతుంది? ఎక్కడోవున్న వెట్టిచాకిరిని రద్దుచేస్తామంటుంది ప్రభుత్వం. తన కిందవుండే ఈ వెట్టిచాకిరిమాత్రం ప్రభుత్వానికి కనపడదు? అది పోయింది. ఈవిధంగా వెట్టిచాకిరి చేస్తున్న గ్రామాధికార్లకు, గ్రామనౌకర్లకు ఎంగిలి మెతుకులుగా చేయి విదిలించినట్లు స్వల్పమైన ఇంక్రిమెంట్లు ఇవ్వడమేకాదు. ఇతర తరగతి ప్రభుత్వోద్యోగులకు కల్పించిన ఏ సౌకర్యాన్ని, ఏ జీవిత భద్రతనుకూడా ప్రభుత్వం ఇంతవరకు గ్రామాధికార్లకు కల్గించలేదు. సంవత్సరానికి ఆరునెలలు పనిచేసే అయ్యవార్లకు చేకూర్చిన లాభాలనుకూడా, రోజూ ఇరవై నాలుగు

—కొరవ 8వ పేజీలో

"ఎన్నికల జోరు, ప్రచారపు హోరు"




వి. ఆర్. కాలేజిని రకరకాల ఎన్నికల నినాదాలతో అలికి అలంకరించి, చూడముచ్చటగా తయారుచేశారు గతవారం విద్యార్థి యూనియన్ ఎన్నికలలో! ఇది పైపై దృశ్యం. లోపలికెళ్ళి చూస్తే గోడలంతా ఇలాగే. ఎప్పుడూలేదు యింత అరాచకం, ఇంత విచ్చలవిడి!

# కడకు సోమశిల గాలిబుడగ దొరికిందా అఖిలపక్షులకు!

సోమశిల వగుళ్ళుబారిందట; ఆనకట్ట కొట్టుకపోతుందట; నెల్లూరు మునిగిపోతుందట—కాలక్షేపం వట్టిన అఖిలపక్షీయులు మళ్ళీ మొదలుపెట్టారీబూరగ. మొన్న 11 తేదీ ఢిల్లీనుంచి సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమీషన్ చీఫింజనీరు శ్రీ దారింగ్టన్ నెల్లూరు వచ్చినప్పుడు, ఆనం వెంకటరెడ్డి

> సోమశిల
> అనవసర వివాదం

జి. సి. కొండయ్య,ఎమ్మెల్యే ఎం. వెంకయ్యనాయుడు, లోక్‌దళ్ ధనెంకుల నరసింహం, మార్క్సిస్టు శ్రీహరి, సి. పి. ఐ. స్వర్ణా వేమయ్య, గునుపాటి రామచంద్రయ్యవగైరాలుఆయన్నుకలుసుకుని తమ సరికొత్త వివాదం బృందగానం చేశారట.

అప్పటికే సోమశిల నిర్మాణం తనిఖీ చేసివచ్చిన దారింగ్టన్‌గారు అంతా సావధానంగా విని, సోమశిల నిర్మాణం తృప్తికరంగా ఉందిపొమ్మనిఒక్కమాటలోతేల్చి చెప్పేశారట. మన చీఫ్ ఇంజనీరు జె. రాజారావుకూడా ఆయనతో సోమశిల వెళ్ళివచ్చారు. ఆయనన్నారు—స్పిల్‌వేలో ఒకచోట సెంట్రుకవాని వగులు కనబడుతున్నమాట వాస్తవమే, ఐతే అది గాలిబుడగవల్ల ఏర్పడిన స్వల్పాతిస్వల్పమైన వగులు. అట్లాంటి వగుళ్ళు ఏ కట్టడంలోనైనా సహజమే. వాటివల్ల నిర్మాణానికి ఎట్లాంటి ప్రమాదమూలేదు— ఇదీ ఆయన చెప్పింది.

సరిగ్గా యిదేమాట మేము నెంక్రితమే చెప్పాము. సోమశిల వగుళ్ళు బారిందని దినపత్రికల్లో వచ్చిన వార్తమీద మేము విచారించి, లోతుగావిచారించి, అది నిరాధారమని తేల్చుకొని, ఆమాట చెప్పాము. మేము సోమశిల వెళ్ళి చూడలేదు; కానీ నిత్యం సోమశిలలో వుండేవార్ని, నిర్మాణం లోతుపాతులు బాగా తెలిసినవార్ని, రాజకీయాలతో సంబంధం లేనివార్ని అడిగి తెలుసుకొన్నాము.

ఈ గాలిబుడగమీద అఖిలపక్షీయులెందుకింత రాద్ధాంతం చేస్తున్నారో ఆశ్చర్యంగా వుంది. అసలు ఆనం వెంకటరెడ్డిగారైతే దాదాపు సంవత్సరం క్రితమే ఈ ఊదర మొదలుపెట్టారు. అప్పటికి గాలిబుడగ కాదుగదా తరగకూడాలేదు. సంవత్సరం తర్వాత ఈ గాలిబుడగ రాబోతుందని ఆయన ముందుగానే కలగని, పత్రికా ప్రకటన లిచ్చినట్టున్నారు. కొండయ్యగారు సరే, రేకాటవందేస్తూ ప్రకటనలు గుప్పించడంలో తనకు తానేసాటి, మేటికదా? దుర్బిణిలోనుంచి సోమశిల వగులు వీక్షించినారో యేమోగానీ, కొండయ్యగారు హైదరాబాదు, విజయవాడ స్థాయి దిగకుండా పత్రికా ప్రకటన లిస్తున్నారు.

సోమశిల నెల్లూరుజిల్లాకు ప్రాణప్రదమైన ప్రాజెక్టు దాని నిర్మాణంలో యే

—కొరవ 10 వ పేజీలో

# మంత్రి హామీయిచ్చి పదినెలలైనా అతిగతీలేని కలిచేడు హాస్టలు!

రాపూరు తాలూకా కలిచేడులో ఒక ప్రభుత్వ హాస్టలు ఏర్పాటుచేయాలని, కలిచేడు హైస్కూలు పాత విద్యార్థుల సంఘం కోరుతున్నది. కలిచేడు మైకా పంపన్న గ్రామం. చుట్టుప్రక్కల పదిపదిహేను గ్రామాలకు కూడలి. అందువల్ల విద్యార్థుల సంఖ్య ఎక్కువ. దాదాపు అందరూ పేద విద్యార్థులే. ప్రక్క గ్రామం పోయి చదువుకోవాల్సొస్తే, అవకాశం లేనివారే. అందువల్లనే కలిచేడు హైస్కూలులో విద్యార్థుల సంఖ్య నానాటికి తగ్గిపోతున్నది.

ఈ స్కూలుకు ఒక హాస్టలు ఏర్పాటుచేస్తే ఏటా ఒక యాభైమంది విద్యార్థులకైనా విద్యాభిక్ష పెట్టినట్లవుతుంది. గత నవంబరులో రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి కలిచేడుకు వచ్చినప్పుడు గ్రామస్తులు ఈ ఆవశ్యకతను ఆయనకు విన్నవించారు. ఆయన ఆ సభలోనే హాస్టలు ఏర్పాటుకు అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించారు. అంతే, మళ్ళీ ఆ సంగతి ఎత్తుకున్న వారేలేరు. మంత్రులు వేసిన పునాదిరాళ్ళకే దిక్కులేదే ఇక మాట చెప్తే ఎంత?

కలిచేడులో హాస్టలు పెడితే, ఉచితగృహవసతిని కల్పించగలిగిన, కల్పించడానికి

> జిల్లా వార్తలు

సిద్ధంగావున్న దాతలున్నారు. హాస్టలు అవసరంవుంది. మంత్రిగారి హామీ వుంది. ఇన్నివున్నా 'అల్లాదినోట్లోకని' అన్నట్లు హాస్టలుమాత్రం రాలేదు. కలెక్టరు దీనిని శ్రద్ధకు తీసుకుంటేతప్ప భవిష్యత్తులో వచ్చేఅవకాశంకూడా లేదు.

### యల్లాయపాళెం చక్కెర అన్యాయం

కోవూరు తాలూకా, యల్లాయపాళెంలో చక్కెర పంపకం అబంధరగా అన్యా

—కొరవ 10 వ పేజీలో


# సూపర్ ఫాస్ఫేట్ ధర పెరిగితే ఏం?

దానికి మించిన సహజ ఎరువు

మా వద్ద ఉంది!

రసాయనిక ఎరువుల ధరలు ఆకాశానికి పోయాయి.

సూపర్ ఫాస్ఫేట్ ధర కూడా అందుబాటు కాకుండా పోయింది.

అందుకే రైతాంగానికి విన్నవించదలచుకున్నాము—

అంతకు మించిన సహజ ఎరువు

గుణంలో శ్రేష్ఠత, ధరలో సరసత గలిగి

భూసారాన్ని పెంపొందించే

## ఎముకల పొడి, ఎముకల జవ

(సహజ నత్రజని 4%, భాస్వరం 22%)

మా వద్ద పుష్కలంగా ఉంది.

సూపర్‌ఫాస్ఫేటులో నత్రజని అసలు లేదు.

భాస్వరం కూడా 16% మాత్రమే ఉంది.

ఈ తేడాను రైతాంగం గుర్తించి ఎముకలపొడి ప్రయోజనాన్ని పొందగలరని ఆశిస్తాము.

100 కిలోల బస్తా రూ. 125.00 లు మాత్రమే!

ఆంధ్ర బోన్ మిల్ కంపెనీ, నెల్లూరు - 2

# సోమయాజులు కన్యాశుల్కం నాటకం అడ్డం తిరిగింది!

గురజాడ 'కన్యాశుల్కం' నాటకాన్ని ఇరవయ్యేళ్ళు వంవత్సరాలుగా, దాదాపు మూడువందలసార్లకుపైగా ప్రదర్శించిన నాటకసమాజం ఒకటి ఈ ఆంధ్రదేశంలో వుందంటే, నమ్మడం నాకు ఆశ్చర్యంగానే వుంది. ఇటీవలికాలంలో నాగభూషణం 'రక్తకన్నీరు' ఒక్కటే అంత ఎక్కువగా ప్రదర్శించిన సాంఘిక నాటకమని



జూలై 27 తేది నెల్లూరులో కృష్ణ కావేరి కళ్యాణి థియేటర్ల ప్రారంభోత్సవ వేదికమీద దాసరి నారాయణరావు, శ్రీమతి విఠల్‌మల్యా, విఠల్‌మల్యా, ఎన్.టి. రామారావు, ఆర్. డి. ఆర్., రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి.

అనుకుంటుండేవాణ్ణి. అది వస్తు వైచిత్ర్య నాటకంకనుక, దానికి అంత ప్రాచుర్యం, జనంలో దానిమీద అంతవ్యామోహం కల్గాయి. మరి 'కన్యాశుల్కం' ఆకోవకు చెందిన నాటకంకాకపోయినా, దాన్ని సినీనట సోదరులు రమణమూర్తి, సోమయాజులు (శంకరాభరణం) రాము రాష్ట్రంలోను, రాష్ట్రేతర ప్రాంతాలలోనూ కలిసి యిప్పటికి దాదాపు మూడువందలసార్లు ప్రదర్శించామని చెప్పుకున్నారు. మొన్న 7 తేది నెల్లూరు పురమందిరావరణలో 'కన్యాశుల్కం' ప్రదర్శనమయ్యాక పాఠకంలో పురకమాదిరి జరిగిన సన్మానసభలో.

ఐతే యిన్నేళ్ళుగా, యిన్నివందలసార్లు ప్రదర్శించిన 'కన్యాశుల్కం' లో వరహా తంగావుందా, పరిపూర్ణతనందిదా (సినీ పరిభాషలో 'పండిందా') అంటే ప్రదర్శన బాగుందికానీ, నాటకం బాగలేదు. అసలు 'కన్యాశుల్కం' నాటకం బాగుంటుందికానీ, ప్రదర్శన బాగుండదనిప్రతీతి. ప్రదర్శన యోగ్యంకాని నాటకం 'కన్యాశుల్కం'. దాన్ని యథాతథంగా ప్రదర్శించడం అసంభవమనే చెప్పాలి. పైగా అది యథాతథంగా ప్రదర్శింపదగిన నాటకంకాదుకూడా. అనవసరమైనఘట్టాలు అనేకం అడ్డుతగుల్తాయి; వాటన్నిటినీ తొలగించి, నాటకప్రయోజనం, పాత్రౌచిత్యం చెడ్డకుండా, చక్కనిశిల్పం మలచుకోగలిగితే 'కన్యాశుల్కం' ప్రదర్శన దుస్సాధ్యం.

రమణమూర్తి 'కన్యాశుల్కం' (ఇప్పుడు శంకరాభరణం సోమయాజులు 'కన్యాశుల్కం' అవాలికాలేలు. సోమయాజులు 'గ్లామర్' వల్లనే ఆనాడు నాటకానికి ఇవకేస్తే రాలపళ్లు జనం విరగబడ్డారు. గిరీశం అన్నట్టు, ఈ ఒక్క విషయం మీదనే అర్ధగంట లెక్చరివ్వొచ్చు; అదటుంచండి.)లో జరగనిది అదే. అందువల్లనే ప్రదర్శన ఎంతో చక్కగా రక్తికట్టినా, నాటకం నిరాశ కల్గించింది.

నాటకం యథాతథంగా, గిరీశం-వెంకటేశం సన్నివేశంతో ప్రారంభమై, అక్కడక్కడ కొన్ని కత్తిరింపులతో పొందికగానే జరుగుతుంది. అగ్నిహోత్రావధానులు ధూంధాం లాడడం, గిరీశం లెక్చర్లు, రామప్పంతులు - మధురవాణి సరస సల్లాపాలు, లుబ్ధావధానుల పెళ్ళిప్రయత్నాలు వగైరాలన్నీ యథాతథంగానే సాగుతాయి. కడపట లుబ్ధావధానులు పెళ్ళి రామప్పంతులు తానులేకుండా పెళ్ళి జరిగినందుకు నందిపడడం; అటుతర్వాత అగ్నిహోత్రావధానులు పెళ్ళివారితో సపరివారంగా దిగడం, అప్పటికే లుబ్ధావధానుల పెళ్ళి అయిపోయిందని తెలిసి అగ్గిమీద గుగ్గిలం అయ్యే సన్నివేశం; ఆ రాత్రికి రాత్రి గిరీశం బండి దారి

—కొరవ 10 వ పేజీలో

# 'దర్శక కేసరి' దాసరి సరికొత్త అతుకులబొంత సీతారాములు

గిద్దలూరు గోపాలరావు

మన తెలుగు సినీమారంగంలో దాసరి నారాయణరావుకు ఒక వర్క్‌షాపు వున్నట్లుంది. అందులో నానావాల తయారు పాత పార్టులు, అతుకులువేసిన పార్టులు, తుప్పుపట్టిన పార్టులు అంటే పాతపాత కథలు పాతచిత్రాలలోని పాత్రలు, తరతరాలంటి తేలికైన మాటలు, చొప్పదంటు స్క్రీన్‌ప్లేలు, దర్శకత్వానికి సంబంధించిన వరమవెత్త సన్నివేశాలు విరివిగా వున్నట్లున్నాయి. కథలు, మాటలు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం యిన్నివుండగా పాటలు మాత్రం ఎందుకు వుండకూడదని యీ వర్క్‌షాపులో యిటీవల పాటలకు సంబంధించిన నాసిరకపు పార్టులుగూడా తెచ్చిపెట్టారు. ఇన్నాళ్ళు దాసరి నారాయణరావు వర్క్‌షాపు ఆల్ రౌండ్ అయింది. దారితప్పి ఏ నిర్మాతైనా యీ వర్క్‌షాపులోకి ప్రవేశించారా, ఈ పాత పార్టులన్నీ అతని నెత్తినరుద్ది, ఒక అతుకుల బొంత వాహనం, అంటే సినిమా తయారుచేసి, రోడ్డుమీదకి వదలడం జరుగుతుంది.

ఈ ఆల్‌రౌండు వర్క్‌షాపులో తయారైన తాజాచిత్రమే జయకృష్ణ మూవీస్ వారి 'సీతారాములు'.

రాము ఒకఫ్యాక్టరీలో కార్మికుడు. కార్మికనాయకుడుకూడా. సీత ఆఫ్యాక్టరీ యజమానురాలు. ఒకరోజు తూర్పున తెల్లవారేసమయంలో రాము సముద్రపు ఒడ్డున పాటపాడుకుంటూవుంటాడు. సీత కూడా అదేసమయానికి అక్కడేవుంటుంది. ఆ పాటని అక్కడికక్కడే అద్భుతంగా ప్రేమిస్తుంది. రెండురోజులు ఆ తేదీ వేళ అక్కడేకలుసుకొని యిద్దరూ పెళ్ళాడేందుకు నిశ్చయించుకుంటారు. అప్పటికి వారికి ఒకరివిషయాలు ఒకరికి తెలియదు. రాము తన ఫ్యాక్టరీలో కార్మికుడని తెలిసి తర్వాతగూడా సీత అతన్నే పెళ్ళాడ నిశ్చయించుకుంది. తన పేరుమీద్నే కొన్నారు. పెట్టేసేదాకా వివాహమాడదని షరతుపెడ్తాడు రాము. [illegible] అనడంతో పెళ్ళిజరిగిపోతుంది. తర్వాతసీత ఫ్యాక్టరీ యజమానురాలుగా, రాము కార్మికనాయకుడుగా లోపలుంటూగూర్చి సంఘర్షింపులు, సమ్మెలు సాగుతాయి.

సీతపై ఆశలు పెంచుకొనివున్న ఆమె

—కొరవ 10వ పేజీలో






నొవొపాన్ పార్టికల్ బోర్డ్

డిస్ట్రిబ్యూటర్: రెడ్డి & రెడ్డి
నెల్లూరు, ఫోన్స్: 668 & 1100

I S I మార్కుతో ఆధునాతనమైన ఫ్యాక్టరీలో తయారుచేయబడుతున్నది, చెదపట్టదు. వాటర్‌ప్రూఫ్. పలు రంగులలో రెండుప్రక్కల మైకా లామినేషన్‌తో కోరినలావులో, సైజులలో లభించును. రెండుప్రక్కల లామినేషన్ వుండిగూడా చాలా చౌక. సాదా పార్టికల్ బోర్డు, మామూలు ప్లయివుడ్‌కన్నా చాలా ధరతక్కువ. అన్ని పెద్ద ప్లయివుడ్ విక్రయదారులకు డీలర్స్ దగ్గర లభించును. డీలర్స్: ఎ. వెంకటేశ్వర్లు & సన్స్, ట్రంకురోడ్, నెల్లూరు ఫోన్: 2


భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్
ఆస్‌బెస్టాస్ సిమెంట్
డోరియా రేకులు
○ మన్నికైనవి
○ వాతావరణంవలన చెక్కుచెదరనివి
○ అగ్నిని నిరోధించగలవి
○ చౌక అయినవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్
అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

చేవిరెడ్డి నమ్మాళ్వార్ చెట్టి [illegible]
ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్స్ [illegible]
రావు అండ్ కుమార్ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
రహీమ్ టింబర్ డిపో [illegible]







# పసిపాపలకు పాలు పుష్టి
# "పైరులకు పుష్టి
# షావాలెస్
# నక్షత్రం మార్కు
# స్టార్ జింక్"

## చిఱు పోషక పదార్థము

పొలాల్లోని తుత్తునాగపు లోపము తీరుస్తుంది - మేలైన స్టార్‌జింక్!

పొలాల్లో పచ్చని పంటలు పండుటకు అత్యావశ్యకమైనది తుత్తునాగపు ధాతువు! ఈ ధాతువు లోపించిన పొలాల్లో పంటలు ఏపుగా పెరుగదు.
మరియు ఆకుపచ్చగా కన్నులకింపునిచ్చే పైరులు పచ్చరంగును కోల్పోయి తెల్లగా నగును. అందువల్ల దిగుబడులు తగ్గిపోతాయ్.
తుత్తునాగ ధాతువు, అధికముగా లభించే స్టార్ జింక్ వేసిన పొలాల్లో పండే వరి, వేరుశెనగ, మిరప, ప్రత్తి, జొన్నలవంటి అన్ని పైర్లు చాలా పుష్టిగా పెరిగి సమృద్ధిగా లాభాల నిస్తాయ్.
మీ పొలాల కవసరమైనంత తుత్తునాగ ధాతువు నందించే షావాలెస్ వారి నక్షత్రం మార్కు స్టార్ జింక్ వాడి దిగుబడులను పెంపొందించి అధిక లాభాలు పొందండి.

**నమ్మదగిన నక్షత్రం**
**సిరులొసగే నక్షత్రం**
**షావాలెస్ నక్షత్రం మార్కు**




PADA 101

# జనవాణి

[3వ పేజీ తరువాత]

నైతం ఏ విధంగామా అధికుల కారని చెప్పడానికే.

నాయకత్వం మారి, కొత్తమంత్రివర్గం ఏర్పడినప్పుడు, మళ్ళీపిళ్ళే మంత్రులైతే, కొత్తదనమే వుండదు. అనమ్మతి మంత్రులు, మళ్ళీ మంత్రిత్వ హామీని పొందే, అసమ్మతివర్గంలో చేరారని అంటున్నారు. ఆ హామీని పురస్కరించుకొని, మళ్ళీ పిళ్ళే మంత్రులయ్యే అవకాశం వుండవచ్చు. కాని ప్రజలు అటువంటి పరిణామాన్ని హర్షించలేరు. మారవలసింది నాయకత్వం ఒక్కటే కాదు, మంత్రివర్గ స్వరూపమే మారిపోవాలి. పాతవారిలో కొందరిని తీసుకోక తప్పక పోవచ్చు; కాని అందరూ వారే అయితే చెన్నారెడ్డిగారు కూడా మారవలసిన అవసరం లేదు. నాయకత్వం మారేట్లుంటే, కొత్తమంత్రివర్గం ఏర్పడేట్లుంటే, కొత్త నాయకుడు దీన్ని గమనించాలి. తనమంత్రివర్గాన్ని కొత్తసీసాలో పాతసారాయి కాకుండా చూడాలి।

నెల్లూరు —సామాన్యుడు

## కావలిలో స్త్రీల కళాశాల కావాలి

ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలే వినవస్తున్న ఈ రోజులలో ఆడపిల్లలను కాలేజికి పంపాలంటేనే భయంగా వుంటున్నది. మరి కావలిలో, బిట్రగుంట, పాతూరు, మసీదుపేట వంటి తూర్పు ప్రాంతాలకు జవహర్ భారతి కాలేజి రెండు మైళ్ళుంటుంది. కలిగినవాళ్ళు రిక్షాలలోనో, కార్లలోనో పోతారు. కానీ మామూలు మధ్యతరగతి పిల్లలు నడచి పోవలసిందే కదా।

ఇంతదూరం నడచి, కాలేజికి పోయిన ఆడపిల్లలు తిరిగి ఇంటికి చేరేదాకా తల్లిదండ్రులకు ఏమీతోచదు. రోడ్డుపై రోమియోల వాళ్ళ వాగుడు ఎట్లా తట్టుకో వచ్చుకాని, పత్రికలలో వస్తున్న అత్యాచారాల వార్తలే ఆడపిల్లల తల్లిదండ్రులను కలవరపెడుతున్నాయి.

అదీగాక, కావలిటౌను ఇంత అభివృద్ధి చెందినా, స్త్రీల కళాశాల లేకపోవడం ఒక కొరతే. ఇప్పుడు వున్న జిల్లాపరిషత్ బాలికల పాఠశాల తూర్పుప్రాంతం ఆడపిల్లలకు అందుబాటులో వుంది కాబట్టి, దానినే జూనియర్ కాలేజిగా మార్చితే అందరికీ అనుకూలం; కావలికి ఇంకొక కాలేజి వస్తుంది. ఆడపిల్లల తల్లిదండ్రుల గుండెదడ కొంతకు కొంతైనా తగ్గుతుంది. నాయకులు, పట్టణంలోని విద్యావంతులు ఆలోచించాలి.

కావలి -సి. ఎం. ఎల్. నరసింహం

★

## పేపరూ—మీరు

(3 వ పేజీ తరువాత)

కొత్తజీవిని సంతరించుకొన్నాయి: వాటికవే సాటి అనిపించుకున్నాయి.

శివారెడ్డి లక్షనన్యాసం చెయ్యబోతున్నదని, మరికొంతకాలం తన వద్యాలతో జ. రై. పాఠకులన్ని మురిపించి, నవ్వించాలని ఆశిస్తున్నాను.

నెల్లూరు —టి. ఆర్. సేవకొమ్మ

★

అందమైన అచ్చు పనులకు
సారథి ప్రింటర్స్
యర్లవారివీధి, నెల్లూరు.

అందర్నీ ఆకర్షించే "వి మ ల్" తో
ప్రతి రోజూ పండుగ చేసుకోండి!!!
VIMAL
విమల్ శిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు
విమల్ మారేజ్ డ్రెసెస్
స్పెషల్‌గా తెప్పించాము.

రసికరంజని గానసభ
(రిజిష్టర్డు) నెల్లూరు.
17-8-80 ఆదివారం సా॥ 6-30 గం॥
కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు హాలులో
గొప్ప గాత్ర సంగీత కచ్చేరి
శ్రీ నెయ్యాటింకర వాసుదేవన్ -గాత్రము
శ్రీ త్రిచ్చూర్ రాజేంద్రన్ -వయొలిన్
శ్రీ త్రిచ్చూర్ నరేంద్రన్ -మృదంగం
టిక్కెట్లు .. చంద్రశేఖర్-ట్రంకురోడ్
వెంకటరమణవిలాస్
పొగతోట.
- ప్రోగ్రాం రోజు హాలువద్ద దొరుకును -

## శ్రీ అరుళ్‌జ్యోతి నటరాజమూర్తి స్వామి ఆశ్రమ కమిటీ

## శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం

దర్గామిట్ట - నెల్లూరు.

పై దేవాలయము జనరల్ బాడి మెంబర్లు 6-8-1980 తేదిన సమావేశము ఈ క్రిందివారిని కమిటీ డైరెక్టర్లుగా ఎన్నుకొనిరి.

1. శ్రీ పి. కె. దొరస్వామి నాయుడు
2. శ్రీ యం. గోపాల్‌నాయర్
3. శ్రీ యస్. శ్రీనివాసులు
4. శ్రీ ఆర్. గోవిందరాజులు
5. శ్రీ డా॥ కె. సుబ్రహ్మణ్యం
6. శ్రీ కె. పాండురంగం

తదుపరి పై తేదీన కమిటీ సమావేశమయి శ్రీ పి. కె. దొరస్వామినాయుడుగారిని వైస్ ప్రెసిడెంటుగాను, శ్రీ యం. గోపాల్‌నాయర్ గారిని సెక్రెటరీగాను ఎన్నుకొనిరి.

సి. రత్నస్వామి,
ఫౌండర్, పర్మినెంటు ప్రెసిడెంటు.

దేశాన్ని కలిసికట్టుగా ఉంచేదేది?

"ప్రధానంగా ప్రజల దేశాభిమానము, దేశం కోసం పాటుపడేందుకూ, త్యాగాలు చేసేందుకూ వారి సుముఖత. ఇదే పూర్తి వాస్తవికత కాదనాలి. ఎందుకంటే దేశ భవిష్యత్తుతో తమ ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని ప్రతి ఒకరికీ తెలుసు."
—ఇందిరా గాంధి.




Davp 80/160

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press. Thipparajuvari Street, Nellore (A P)